క్లుప్తంగా

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని డీఈవో కార్యాలయంలో మంగళవారం సావిత్రిబాయి పూలే పురస్కారాల కార్యక్రమ కరపత్రాలను డీఈవో అశోక్ ఆవిష్కరించారు. డీఈవో మాట్లాడుతూ.. జనవరి 5న బీసీటీయూ ఆధ్వర్యంలో పూలే పురస్కారాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, అసోసియేటెడ్ అధ్యక్షుడు మోహన్, బాబు, మహేందర్, గంగోనె సంజీవ్, మోహన్‌రెడ్డి, నవీపేట్ ఎంఈవో అశోక్ పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగుల వినూత్న నిరసన



నిజామాబాద్‌అర్బన్: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు నగరంలో చేపట్టిన నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఈమేరకు మంగళవారం వారు వినూత్నంగా నిరసన చేపట్టారు. ధర్నాచౌక్‌లో వారు ఒంటి కాలిపై నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు రాజు, మమత, శ్రీదేవి, చంద్రశేఖర్, రాగిణి, గోపాల్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న నిరాహార దీక్ష



నిజామాబాద్‌అర్బన్: నగరంలో ధర్మసమాజ్ పార్టీ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష మంగళవారం కొనసాగింది. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుమన్, జిల్లా అధ్యక్షుడు మహిపాల్ దీక్షలో పాల్గొని, మాట్లాడారు. ప్రజలందరికీ నాణ్యమైన విద్య, వైద్యం అందించాలన్నారు. పేదలకు ఇళ్లు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు



డిచ్‌పల్లి : విద్యార్థులు పరీక్షలంటే భయంతో ఒత్తిడికి గురికావద్దని, ప్రణాళికబద్ధంగా చదివి, పరీక్షలు రాయాలని ప్రముఖ వైద్యుడు జలగం తిరుపతిరావు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం 'ఒత్తిడిని జయించి పరీక్షల్లో ఏవిధంగా విజయం సాధించాలి' అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రిన్సిపాల్ సీహెచ్ చంద్రవిఠల్, అధ్యాపకులు ఆయనను సన్మానించారు. యోగా గురువు నగేష్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేపై అవగాహన



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో సతీష్ కుమార్, ఏపీవో రవి, టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు, సర్వేయర్లు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠాలు అర్థమయ్యేలా బోధించాలి

మాక్లూర్: బాధ్యతాయుతంగా పని చేస్తూ విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని ఇంటర్ విద్యాశాఖ అధికారి రవికుమార్ లెక్చరర్లను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి, లెక్చరర్ల బోధన విధానంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ గంగారాం, లెక్చరర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులందరూ ఉత్తీర్ణులు అయ్యేలా ఇప్పటినుండే తగు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.



డిచ్‌పల్లిలో..



సిరికొండలో..



ధర్పల్లిలో..

అక్రమ కేసులు ఎత్తివేయాలి

- లగచర్ల రైతులను విడుదల చేయాలి
- బీఆర్‌ఎస్ శ్రేణుల డిమాండ్
- అంబేడ్కర్ విగ్రహాలకు వినతి



నగరంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మేయర్ నీతూకిరణ్, బీఆర్‌ఎస్ నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ మంగళవారం వారు నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. రైతులపై అక్రమ కేసులు పెట్టి, జైళ్లలో నిర్బంధించి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ నీతూకిరణ్ మాట్లాడుతూ.. లగచర్ల రైతుల అక్రమ అరెస్టులు రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాచరిక పాలన సాగిస్తుందని, అమాయక గిరిజన దళిత రైతుల భూములను అక్రమంగా లాక్కుంటుందని అన్నారు. బాధితులకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందన్నారు. మోపాల్‌లో మాజీ జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ.. లగచర్లలో రైతులు భూములు ఇవ్వలేదన్న కోపంతో వారిపై కేసులు నమోదుచేయడమే కాకుండా, బేడీలు వేశారని గుర్తుచేశారు. రైతులకు బేడీలు వేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు, నాయకులు రాజు, ప్రభాకర్‌రెడ్డి, సుజిత్ ఠాగూర్, సత్య ప్రకాష్, రాజు, గాండ్ల లింగం, ఆయా మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆకుల కొండూర్‌లో..



ఇందల్వాయిలో..



జక్రాన్‌పల్లిలో..

ఎండీఎం కార్మికుల వంటా-వార్పు



నగరంలోని ధర్నాచౌక్ వద్ద వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

నిజామాబాద్ సిటీ: నగరంలోని ధర్నాచౌక్ వద్ద మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికులు వంటా-వార్పు చేపట్టి నిరసన తెలిపారు. తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈమేరకు ధర్నాచౌక్ వద్ద రోడ్డుపైనే వంట చేసి, నిరసన తెలిపారు. కార్మికులకు సీఐటీయూ తరఫున నూర్జహాన్ మద్దతు తెలిపి, మాట్లాడారు. ఎండీఎం కార్మికులకు ప్రభుత్వం రూ.10వేల వేతనం ప్రకటించాలన్నారు. మెనూ ఛార్జీలు పెంచాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు చామంతి, లక్ష్మి, సుజాత, నిరంజన, హరిశంకర్, శేఖర్, విజయ్, రెడ్డన్న, పోశెట్టి, గోపాల్, కనకయ్య, లక్ష్మి, పద్మ పర్వాయి, నాగమణి, నరసమ్మ, కళావతి, శిరీష పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



మోపాల్: ఇందూరు జిల్లా బాల సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి కవితా రచన పోటీల్లో మండలంలోని సిర్‌పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. ఈసందర్భంగా పాఠశాలలో మంగళవారం సదరు విద్యార్థులను హెచ్‌ఎం సత్యనారాయణ అభినందించారు. 'నేను నా బాల్యం' అనే అంశంపై జరిగిన కవితా రచన పోటీల్లో విజేతలుగా నిలిచిన అక్షయ, చైత్రను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు వేదిక జిల్లా అధ్యక్షుడు కాసర్ల నరేష్‌రావు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు శ్యామల, వందన, గాయత్రి, నీలేష్, అక్బర్ బాషా, లలిత పాల్గొన్నారు.

కాకతీయ కాలువలో నీటిపై పేరుకుపోయిన నాచు



కాలువలో నాచు.. నీటి సరఫరాకు అడ్డు

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటి సరఫరా చేసే కాకతీయ కాలువ నీటిలో నాచు పూర్తిగా పేరుకుపోయింది. దీంతో నీటి సరఫరాకు తీవ్ర అంతరాయంగా మారింది. కాకతీయ కాలువ నీటి ఆధారంగా పంపుసెట్లు బిగించుకున్న రైతులకు మాత్రం నిత్యం చుక్కలు కనిపిస్తున్నాయి. పైపుల వద్ద నాచు అడ్డురావడంతో నీటి సరఫరా కావడం లేదని వారు వాపోతున్నారు. చెత్త కూడ తోడవడంతో మరింత ఇబ్బందిగా మారింది. ప్రతి సంవత్సరం ఖరీఫ్, యాసంగీ సీజన్ ప్రారంభంలో కాలువలో చెత్త ను తొలగించాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

మున్సిపల్ డ్రైవర్ల ఆందోళన



నిజామాబాద్ సిటీ: నాగారంలోని ఓ పెట్రోల్ బంక్ వద్ద మంగళవారం చెత్త సేకరించే మున్సిపల్ కార్పొరేషన్ వాహనాల డ్రైవర్లు ఆందోళన చేశారు. టోకెన్‌కు సరిపడా పెట్రోలు పోయడం లేదని, ప్రతీ వాహనంలో తక్కువ పెట్రోలు పోస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణ పెట్రోలుకు బదులు పవర్ పెట్రోలు పోస్తున్నారని దీంతో ప్రతీరోజు రూ.50 నుంచి రూ.100 తమ జేబుల్లోంచి ఇవ్వాల్సి వస్తుందన్నారు. డ్రైవర్ల ఆందోళనకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మద్దతు ప్రకటించారు. అనంతరం అధికారులతో మాట్లాడారు. పెట్రోల్ పంపు వద్ద జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్‌కు ఫిర్యాదు చేశారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

వేల్పూర్: మండలస్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి అన్నారు. వేల్పూర్ ఏఎంసీ వైస్‌చైర్మన్ గడ్డం నర్సారెడ్డితో కలిసి మండల స్థాయి అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, మండల పరిషత్, విద్యాశాఖ, ఇందిరమ్మ ఇళ్ల సర్వే, ఇతర పనులపై అధికారును అడిగి తెలుసుకు న్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అలస త్వం చేయకుండా పనులు చేయాలని అధికారులకు సూచించారు. ఎంపీడీవో బాలకిషన్, డిప్యూటీ తహసీల్దార్ మధు, ఎంఈవో రేణుక, ఈజీఎస్ ఏపీవో అశోక్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అన్వేష్‌రెడ్డి



జీపీ కార్మికుల ముందస్తు అరెస్ట్



డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో పంచాయతీ కార్మికులు, టీయూసీఐ నాయకులు



సిరికొండలో..

డిచ్‌పల్లి: మండలంలోని జీపీ కార్మికులను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వగా, హైదరాబాద్ వెళ్లనున్న జీపీ కార్మికులను, కార్మిక సంఘాల నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ధర్నాకు వెళ్లనున్న తమను అరెస్ట్ చేయడం సరికాదని కార్మికులు అన్నారు. టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న, మురళి, జీపీ గంగాధర్, కారోబార్ రవి, రాము, సురేష్, పీవైఎల్ ఉపాధ్యక్షుడు మోహన్, రాజేందర్, వనిత, శకుంతల, ఇంతియాజ్, ఖాజా తదితరులు ఉన్నారు.

సిరికొండ: హైదరాబాద్‌కు వెళ్లకుండా సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్ట్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన ధర్నాకు వెళ్లకుండా అడ్డుకున్నారన్నారు. పార్టీ నాయకులు రామకృష్ణ, రమేష్, సాయారెడ్డి, ఆశన్న, రాములు, రాజన్న, లింగం, దాసు ఉన్నారు.

ఆధ్యాత్మికం..

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



సిరికొండ: మండలంలోని పీసరగుట్టతండాలో నూతనంగా నిర్మించిన జగదాంబ దేవి, సేవాలాల్, రామారావు మహరాజ్ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను ఈ నెల 18నుంచి 20వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా నేడు విగ్రహాల ఊరేగింపు, ప్రత్యేక పూజలు, రేపు విగ్రహాలకు అభిషేకం, ఇతర పూజలు, 20న విగ్రహ ప్రతిష్ఠాపన, శాంతి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడురోజులపాటు భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

తల్లిదండ్రులకు పాదపూజ

నిజామాబాద్ రూరల్: శబరిమల పాదయాత్ర చేసిన గురుస్వామి నందకిశోర్ మంగళవారం తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. అనంతరం నందకిశోర్‌ను కాలనీవాసులు సన్మానించారు.

దత్తక్షేత్రానికి తరలిన భక్తులు



నిజామాబాద్ రూరల్: కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా జిల్లాలోని దత్త క్షేత్రం గానుగాపూర్‌కు మంగళవారం నగరంలోని దత్తస్వామి భక్తులు, మాలధారణ స్వాములు ప్రత్యేక వాహనాలలో తరలివెళ్లారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ యాత్రలో తెలంగాణ, కర్ణాటక పరిధిలో ఉన్న ప్రముఖ దైవ క్షేత్రాలను దర్శనం చేసుకుని తిరిగి రానున్నట్లు హరిదాస్ స్వామీజీ తెలిపారు.

ఘనంగా మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవం



నిజామాబాద్ రూరల్: మండలంలోని కేశాపూర్ గ్రామంలో మహాలక్ష్మి ఆలయం 6వ వార్షికోత్సవం మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలు తీసి అమ్మవారికి సమర్పించారు. ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఉంచి ఊరేగింపు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డిరాజిరెడ్డి అమ్మవారికి పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆయనను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు సన్మానించారు.

భక్తిశ్రద్ధలతో తిరుప్పావై ప్రవచనాలు



నిజామాబాద్ రూరల్: నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా తిరుప్పావై ప్రవచనాల కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కలకుంట్ల శ్రీధరాచార్యుల ప్రవచనాలు చేశారు. ఆలయ ఈవో వేణు, ప్రశాంత్ కుమార్ భక్తులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



నిజామాబాద్ నాగారం : నగరంలోని ఇందూరు మదర్‌హుడ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మంగళవారం ఆస్పత్రి మూడో వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని నూడా చైర్మన్ కేశవేణు ప్రారంభించారు. రక్తదాతలను రియల్ హీరో జ్ఞాపికతో సన్మానించారు. ఆస్పత్రి యాజమాన్యం, సిబ్బంది, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,200	వెండి(కిలో)	94,500
22 క్యారెట్స్	73,075		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	40	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	60	90	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	35	60
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	30	60	గోబిపువ్వు	15	30
వంకాయ	30	50	బీట్‌రూట్	40	60
పాలకూర	20	50	కరివేపాకు	50	70
మెంతికూర	25	30	చామగడ్డ	35	60
కొత్తిమీర	30	40	గోరుచిక్కుడు	35	60
పుదీనా	50	80	చిక్కుడు	30	50
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-1.30,7.00
స్క్రీన్-2	పుష్ప-2(తెలుగు)-11.00,4.30, 10.00
స్క్రీన్-3	మిస్‌యూ(తెలుగు)-10.40,1.20, 7.50,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10,10.15
స్క్రీన్-2	ఫియర్(తెలుగు)-11.45 మిస్‌యూ(తెలుగు)-2.20 పుష్ప-2 (తెలుగు)-5.10,9.15
స్క్రీన్-3	ప్రణయ గోదారి(తెలుగు)-11.10 పుష్ప-2(హిందీ)- 2.20 6.25 10.30
స్క్రీన్-4	పుష్ప-2(హిందీ)-10.00 పని(తెలుగు) -2.05 మిస్‌యూ-5.10 10.35 ఫియర్(తెలుగు)- 10.35
లలితామహల్	మిస్‌యూ (తెలుగు)
దేవి	పని(తెలుగు)
నటరాజ్	పుష్ప-2 (హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

సంక్షిప్తం

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక నాయకులు పంపిణీ చేశారు.ఈ మాజీ సర్పంచ్ శేఖర్, సాగర్, స్వామి, గంగారాం పద్మారావు రణవీర్, అబ్బాస్ శ్రీనివాస్, గంగా గౌడ్, బట్టు శ్రీధర్, గోడ క్రాంతి, నిఖిల్, నవీన్, శివపాల్, కపిల్, మైపాల్, గంగాధర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు నవకాంత్, శేఖర్, ప్రియాంక రాష్ట్రస్థాయి సీఎంకప్ బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా క్రీడాకారులను హెచ్‌ఎం, మండల విద్యాధికారి శ్రీనివాస్ అభినందించారు.

విద్యుత్ దీపాల ఏర్పాటు



మోపాల్: మండలకేంద్రంలో మంగళవారం మోపాల్ యువసేన యూత్ సభ్యులు తమ సొంత డబ్బులు రూ.12వేలతో విద్యుత్ వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. విద్యుత్‌శాఖ లైన్‌మెన్ మంగళవారం వాటిని బిగించారు. యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, ప్రతినిధులు దండు కిరణ్, అరవింద్, లక్ష్మణ్, రామ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లన్నకు ఘన నివాళి



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఎన్‌ఆర్ భవన్‌లో మంగళవారం రైతాంగ ఉద్యమ నాయకుడు సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ దివంగత నాయకుడు పిట్ల ఎల్లన్న సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఎల్లన్న చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. నాయకులు శివకుమార్, గోపాల్, రమేష్, మోహన్, రాజు, ఎల్లప్ప, నర్సింగ్ రావు, మల్లేష్, సాయిలు పాల్గొన్నారు.